MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

GHMC hmda Growing Global TS-bPASS

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 31-05-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# చిన్న చెరువు కట్టకింద సర్కార్ భూమి హాంఫట్..!

- కబ్జాదారుల కబంధహస్తాల్లో ప్రభుత్వ భూమి
- చెరువు ఆయకట్టుకింది అసైన్డ్ భూమిని వదలని భూ బకాసురులు
- సుమారు 12.13 ఎకరాల అసైన్డ్ ల్యాండ్ అన్యాక్రాంతం
- సదరు భూమిలో పెట్రోల్ బంకులు, బార్లు, వైన్ షాపులు, షెడ్లు వెలిసిన వైనం
- వేరువేరు పార్టీలలో ఉన్న ఒకే కుటుంబానికి చెందిన మాజీ, తాజా ప్రజా ప్రతినిధులు
- చోద్యం చూస్తున్న సరూర్ నగర్ మండల రెవెన్యూ అధికారులు హైడ్రా దృష్టి సాధించాలని కోరుతున్న స్థానికులు

చిన్న చెరువు కబ్జాదారుల కబంధ హస్తాల్లో దాదాపు కుచించుకుపోయింది. దీనికి తోడు చెరువు కట్ట కింద ఉన్న సర్కార్ (అసైన్డ్) భూమిని సైతం భూ బకాసురులు పూర్తిగా మింగేశారు. ఇదెక్కడో మారుమూల మండలంలోనో.. గ్రామంలోనో అనుకుంటే బురదలో కాలేసినట్లే. నగరం నడిబొడ్డున రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్ మండల పరిధిలోనే. సరూర్ నగర్ మండలం, మన్సురాబాద్ గ్రామ రెవెన్యూ సర్వే నెంబర్ 93/1 పరిధిలో 12.13 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇది చిన్న చెరువు కట్ట కింద ఉన్నటువంటి సర్కార్ ల్యాండ్. దీనిని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరాగాంధీ హయాంలో కొంత మంది ఎస్సీ పేద రైతులకు అప్పటి ప్రభుత్వం సాగు చేసుకోవడానికి అసైన్డ్ చేసింది. సదురు భూమిఇప్పటికి రెవెన్యూ రికార్డులలో ప్రభుత్వ భూమి గానే నమోదయి ఉంది. అయితే అప్పట్లో అసైన్డ్ చేసిన పేదలను ఒక కుటుంబం తమ ధన, అంగబలంతో వారి నుంచి స్వాధీన పరుచుకున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. స్థానికంగా ఉండే సదురు కుటుంబ సభ్యులు వేర్వేరు పార్టీలలో ఉన్న ఒకే కుటుంబం కావడంతో మీరు కబ్జా నుంచి సర్కార్ భూమిని అధికారులు స్వాధీనం చేసుకోలేకపోతున్నారని తెలుస్తోంది. ఇప్పటికైనా సరూర్ నగర్ మండల రెవెన్యూ అధికారులు, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి వందల కోట్ల విలువైన ఈ ప్రభుత్వ భూమిని కాపాడాలని పలువురు కోరుతున్నారు. దీనిపై హైడ్రా కూడా దృష్టి సాధించి విలువైన భూమిని ప్రజల ఉపయోగాలు వినియోగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.




| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | | | | | ప్రభుత్వము | |
| 48 | Mansoorabad | Houses/House Sites | 74 | 7.2500 | పట్టా | మెట్ట/ఖుష్కి |
| 49 | Mansoorabad | Irrigation – Shikam (Water Bodies) | 77 | 6.3700 | శిఖం | ఇనాం పట్టా / శికం పట్టా / శికం ప్రాజెక్ |
| 50 | Mansoorabad | Government Lands | 93/1 | 12.1300 | ప్ర. భూమి/ ప్రభుత్వ భూమి/ ప్రభుత్వము | ప్ర.భూమి/ప్రభుత్వ భూమి /సర్కారి |

Showing 41 to 50 of 51 entries
Previous 1 2 3 4 5 6 Next

ఈ కబ్జాలపై మరో కథనంతో మీ ముందుకు.. క్రైమ్ మిర్రర్..

2లో

# రాజీవ్ యువ వికాసం రుణాలు మంజూరి పత్రాలు సిద్ధం చేయాలి.

- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగం పూర్తి చేయాలి.
- వర్షాలతో, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.
- ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి
- ఇందిరమ్మ ఇండ్ల పెండింగ్ దరఖాస్తులు పరిశీలించాలి.
- విత్తనాల కొరత లేకుండా చూడాలి.
- అధికారులు హెడ్ క్వార్టర్ విడిచి వెల్లోద్దు: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

2లో

# బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే యాదయ్య



**చేవెళ్ల (క్రైమ్ మిర్రర్):** చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామంలో శ్రీ దశావతార సైత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి రాజగోపుర కలశ ప్రతిష్ట బ్రహ్మోత్సవాలను ఘనంగా శుక్రవారం ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాలలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు దైవచింతలను అలవాటు చేసుకుని భక్తి భావంతో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ అనూష సత్తయ్య గౌడ్, శ్రీపాల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చిన్న చెరువు కట్ట కింది సర్కార్ భూమి హాంఫట్...!

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, క్రైమ్ మిర్రర్ :** చెరువులు కుంటలు ప్రభుత్వ భూముల కబ్జాలపై ఉక్కు పాదం మోపుతున్న హైడ్రా అధికారులు ఓసారి చిన్న చెరువు ఆయకట్టు కింది సర్కార్ భూమిపై కూడా నజర్ వేయాలని కోరుతున్నారు. రంగారెడ్డి జిల్లా, సరూర్ నగర్ మండల పరిధిలోని మనసురాబాద్ గ్రామ రెవెన్యూ లో రికార్డుల ప్రకారం 12.13 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇది ఇప్పటికే కబ్జాదారుల కబంధ హస్తాల్లోకి వెళ్లిపోయింది. కానీ సదురు ఆక్రమణదారులు అందులో ఎటువంటి నిర్మాణాలు చేపట్టకుండా తాత్కాలిక షెడ్లు, బార్లు, వైన్స్ నిర్మాణాలు చేపట్టారు. మరికొంత భాగంలో ఓ పెట్రోల్ బంక్ కు అద్దెకు ఇచ్చారు. దాని పక్కనే మరో పూర్తిస్థాయి నిర్మాణాలను కూడా సైట్ విజిట్ చేస్తే తెలిసిపోతుంది. వందల కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కబ్జాదారుల చెర నుంచి విడిపించాలని ప్రతిపక్ష పార్టీలు ప్రజా సంఘాలు, సామాజికవేత్తలు కోరుతున్నారు.

**చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు..!**

రంగారెడ్డి జిల్లా, సరూర్ నగర్ మండల పరిధిలో ఎక్కడెక్కడ ప్రభుత్వ భూములు ఉన్నాయో రెవెన్యూ అధికారులకు తెలియదనుకోవడం హాస్యాస్పదం. మన్సూరాబాద్ గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న 12.13 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడ్డానికి రెవెన్యూ అధికారులు తీసుకున్న చర్యలు శూన్యం. దీంతో స్థానిక ప్రజల్లో కూడా రెవెన్యూ అధికారులపై నమ్మకం పోయింది. ఇప్పటికైనా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, ప్రభుత్వం జోక్యం చేసుకొని వందల కోట్ల ప్రభుత్వ భూమి కాపాడాలని పలువురుడిమాండ్ చేస్తున్నారు. హైడ్రా అధికారులు కూడా దృష్టి సారించాలని కోరుతున్నారు. త్వరలోనే అన్ని ఆధారాలతో హైడ్రాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు పలు ప్రజాసంఘాల

# లక్ష్మీ విజయ స్పెషాలిటీ హాస్పిటల్ నూతన ప్రారంభోత్సవం...

**నాణ్యమైన వైద్య సేవలు అందించడం కోసం కృషి చేస్తాము...**

**డాక్టర్ రమావత్ శంకర్ నాయక్- డాక్టర్ విజయ**






**దేవరకొండ, మే 30 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** దేవరకొండ పట్టణ,పరిసర ప్రాంత ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లి వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడకుండా పట్టణంలోని అధునాతన టెక్నాలజీ తో ప్రారంభమైన లక్ష్మీ విజయ స్పెషాలిటీ హాస్పిటల్ యొక్క వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ రమావత్ శంకర్ నాయక్ డాక్టర్ విజయ అన్నారు. శుక్రవారం పట్టణంలోని గాంధీ నగర్ లో జ్యోతి ప్రజ్వలన చేసి హాస్పిటల్ నూతన భవనం ను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా అత్యంత విజయవంతంగా చేసిన ప్రతి సర్జరీ 100% సక్సెస్ అవుతూ, వైద్యరంగంలో అపార అనుభవంతో నేడు నూతన టెక్నాలజీ మరియు నూతన పరికరాలతో 50 బెడ్స్ సామర్థ్యం గల సొంత నూతన భవనంలోకి మార్పు బడిందని అన్నారు..

# కార్యకర్తల కుటుంబానికి అండగా ఆర్థిక సహాయం

**మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ గఫార్**

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నాంపల్లి మండలం పరిధిలోని నేరెళ్ల పల్లి గ్రామంలో ఆక రాములు ఇటీవల అనారోగ్యంతో భయపడుతూ శుక్రవారం మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ గఫార్ రాములు మృతదేహాన్ని సందర్శించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్య క్రియల నిమిత్తం 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. గ్రామంలో ఎలాంటి సమస్య వచ్చినా ఏ సమయం లో కానీ తలుపు తట్టుతే చాలు నేనున్నాను అంటూ ముందుండి సమస్యలను పరిష్కరించే గొప్ప నాయకుడు గఫార్ అని పలువురు అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ బచ్చనబోయిన రమేష్, గునేబోయిన యాదయ్య, మల్లయ్య, రాములు, మాద రమేష్, బచ్చనబోయిన కొండల్, వంగూరి సైదులు, ఉడుత పర్వతాలు, ఎడ్ల వెంకన్న, శ్రీరాములు, మేకల రాజు,కర్నాటి అంజి, పల్లె క్షత్రయ్య, చాంద్ పాషా, సైదుసేన్, హస్సేన్, బారి యాదయ్య, టేకులపల్లి వెంకన్న, ఎరుకల వెంకటేష్, ఎడ్ల చంద్రయ్య, ఎడ్ల అంజి, ఆక నర్సింహా, ఆక లింగయ్య నరసమ్మ, ఎడ్ల పెద్దులు, మాదగోని మారయ్య, ఉడుత యాదయ్య, బొడ్డోజు మురళీ, పల్లె అంజనేయులు, శ్రీరాములు, ఎడ్ల సైదయ్య తదితర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

# రాజీవ్ యువ వికాసం రుణాలు మంజూరి పత్రాలు సిద్ధం చేయాలి.

**సంగారెడ్డి జిల్లా:** కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలోకి వ్యవసాయశాఖ ,రెవెన్యూ శాఖ ,పంచాయతీ రాజ్ శాఖ , వివిధ శాఖల అధికారులతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం 50 నుండి ఒక లక్ష రూపాయల రాజీవ్ యువ వికాస్ రుణాలు మంజూరు ఫైనల్ లిస్ట్ ఏంపిడిఓలు జిల్లా కార్యాలయలకు వెంటనే పంపించాలని ఆదేశించారు. జూన్2న ప్రొసీడింగ్స్ అందించడం జరుగు తుందని, బ్యాంకర్, రాజీవ్ యువ వికాస్ రుణాలు మం జూరు సహకరించాలని అన్నారు. జూన్ మాసంలో రావలసిన వర్షాలు పది రోజులు ముందుగానే వచ్చాయనీ అందుకు అనుగుణంగా వ్యవసాయ శాఖ ముందు జాగ్రత్తలు తీసుకోవలసిన చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ సీడ్ స్టాకు పెట్టాలన్నారు. టాస్కోర్స్ తనిఖీలు చేసి ఎంఏఓ, ఏఈఓ లు, రైతులకు కావలసిన సమాచారం అందించాలన్నారు. దాదాపు పది సంవత్సరాలు తరువాత ముందుగా ఋతుపవనాలు వచ్చాయన్నారు. విత్తనాల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి, పచ్చిరొట్ట విత్తనాల కొరత లేదనీ తెలిపారు ,వర్షాలకు పంట నష్టం అంచనా వేసి రిపోర్టు అందించాలనీ ఆదేశించారు. ఉద్యాన ఉద్యానవన శాఖ ఆయిల్ ఫామ్ లో పంటలను రైతులను ప్రోత్సహించాలన్నారు. జిల్లాల్లో వానాకాలం సీజన్ కు పంటల సాగు ప్రణాళిక,విత్తనాలు ,ఎరువుల లభ్యత పై వివరాలు అడిగితెలుసుకున్నారు . టాస్క్ ఫోర్స్ టీమ్‌ను సిద్ధం చేయాలి ముమ్మరంగా తనిఖీలు నిర్వహించాలనీ సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు రాపిడ్ రెస్పాన్స్ వాహనాలను సిద్ధం చేయాలన్నారు.

# గ్రానైట్ అండ్ టైల్స్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ ని సత్కరించిన మున్నూరుకాపు ప్రముఖులు

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఖమ్మం జిల్లా గ్రానైట్ అండ్ టైల్స్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తెడ్ల రమేష్ ఎలక్ట్రీషన్స్ యూనియన్ అధ్యక్షుడిగా ముత్యాల గోవర్ధన్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వారిద్దరిని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ రిటైర్డ్ పోలీస్ అధికారి కేదాసు నర్సయ్య ప్రలపనేని నాగయ్యల ఆధ్వర్యంలో మున్నూరుకాపు ప్రముఖులు ఘనంగా సన్మానించారు.రమేష్ గోవర్ధన్ లు ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కర్నాటి సోమయ్య కొలనుపాక యుగంధర్ ప్రముఖ న్యాయవాది మూరగుండ్ల శ్రీధర్ గోగం సురేష్,ద్రాక్షపల్లి రాంచందర్ బొగ్గారపు మల్లేష్ రావు ముత్యాల శ్రీకాంత్ మహేష్ తదితర ప్రముఖులు శాలువాలతో సన్మానించారు. ఆ తర్వాత సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీని శాలువాతో సత్కరించారు.



# టి ఆర్ జి ఎస్ తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం నల్గొండ జిల్లా యువజన విభాగం జిల్లా అధ్యక్షుడుగా ధనావత్ నరేష్ నాయక్ ఎన్నిక

**ఈ ఎన్నిక పత్రం తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ధీరావత్ రవి నాయక్ చేతుల మీదగా అందుకున్నారు.**

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** దామరచర్ల మండలం కొత్తపేట గ్రామపంచాయతీకి చెందిన ధనావత్ నరేష్ తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం నల్లగొండ జిల్లా యువజన విభాగం అధ్యక్షునిగా ఎన్నికైన ఈ సందర్భంగా ధనావత్ నరేష్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి గిరిజన సమస్యలపై అధ్యయనం చేసి సమస్యల పరిష్కారం దిశగా ఉద్యమాలను చేపడతామని గిరిజనులకు 10% రిజర్వేషన్ అమలు చేసేంతవరకు పోరాటం కొనసాగిస్తామని అదేవిధంగా గిరిజన గ్రామపంచాయతీలను రెవెన్యూ గ్రామపంచాయతీగా ఈ ప్రభుత్వం ప్రకటించాలని వారు కోరారు. నా ఎన్నికకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం వ్యవస్థాపకులు ధీరావత్ రవి నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు



ధనవత్ శ్రీను నాయక్, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు ధీరావత్ శ్రీనునాయక్, నాగు నాయక్ రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకులు వేధింపుల వల్ల అమాయకుడు బలవడం అత్యంత అవమానవీయం

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**కూకట్ పల్లి, మే 30 (క్రైమ్ మిర్రర్) :** కాంగ్రెస్ పార్టీ నాయకులు వేధింపుల వల్ల అమాయకుడు బలవడం అత్యంత అవమానవీయం అని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శు క్రవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోరబండ డివిజన్ బిఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు సర్దార్ కాంగ్రెస్ కార్పొరేటర్ వేధింపుల వల్ల ఆత్మహత్య చేసుకోవడం ఎంతో కలచివేసిందని, గత కొన్ని నెలలుగా సర్దార్ ని పలు రకాలుగా వేధిస్తున్నారని అన్నారు. 15 రోజుల క్రితం సర్దార్ ఇంటిని సైతం కూల్చి వేయించారు అని, అన్ని వైపుల నుంచి వేధింపులు ఎక్కువ కావడంతో తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఆవేదన వ్యక్తం చేశారు. రెండున్నర ఏళ్ల వయసున్న పిల్లలు, భార్య అనాధలు అయ్యారని ఇలా అమాయక ప్రజలను వేధిస్తూ రాక్షసుల్లా పీడిస్తున్న ఇలాంటి నాయకులను క్షమించరాదని, వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజలు కూడా వీరి అరాచకాలను గమనిస్తున్నారని తొందరలోనే ఇటువంటి నాయకులకు ముగింపు పలికే రోజు వస్తుందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో పది సంవత్సరాలు అధికారాలు అనుభవించి కాంగ్రెస్ కు వెళ్ళిన నాయకులే ఈ అరాచకాలు చేస్తున్నారు అని, పిసిసి అధ్యక్షుడు గమనించాలి అని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో చిన్న, మధ్య తరగతి కుటుంబాలు ఇల్లు కట్టుకుంటే స్వాగతించాంఅని, ప్రతి సోమవారం ప్రజావాణిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బిల్డింగ్ లపై పిర్యాదులు చేయడం, బెదిరించి నిర్మాణదారుల వద్ద డబ్బులు దండుకోవడం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ది ఇదే నా అని ఎద్దేవా చేసారు. శేరిలింగంపల్లిలోని అయ్యప్ప సొసైటీలో ఎలాంటి పర్మిషన్లు లేకుండా బిల్డింగ్ నిర్మిస్తుంటే ఎందుకు కూల్చివేతలు చేపట్టలేదు అని? బిఆర్ఎస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు సర్దార్ మృతికి కాంగ్రెస్ పార్టీనే బాధ్యత వహించాలి అని అన్నారు. అలాగే ఫతేనగర్ బ్రిడ్జి కోసం నాటి మంత్రి కేటీఆర్ నిధులు కేటాయించి శంకుస్థాపన చేశారు అని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం పోవడం వల్లే మొన్న ఇద్దరు వ్యక్తులకు తీవ్రగాయాలయ్యాయి అని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఫతే నగర్ బ్రిడ్జి, అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని లేని ఎడల బ్రిడ్జి వద్ద ధర్నా చేస్తామని హెచ్చరించారు. ప్రజల పక్షాన పోరాడతాము అని తెలిపారు.

## మునుగోడు మండల సిపిఐ యాత్రిక్ కార్యదర్శిగా చాపల శ్రీను

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండల పరిధిలోని సింగారం గ్రామంలో ఈనెల 29 న సిపిఐ 15 వ మండల మహా సభ నిర్వహించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన పలు వాగ్దానాలు అమలు చేయాలని జిల్లా కార్యవర్గ సభ్యులు గురిజ రామచంద్రం ,పలు డిమాండ్లను అమలు చేయాలని తీర్మానం చేయడం జరిగింది.పార్టీ మహాసభలో నూతన కౌన్సిల్ 33 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకొని ,13 మంది కార్యవర్గాని ఎన్నుకొని కార్యవర్గం నుండి మండల కార్యదర్శిగా చాపల శ్రీను ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందినీ జిల్లా కార్యవర్గ సభ్యులు గురిజ రామచంద్రం శుక్రవారం ప్రకటించారు.మూడవసారి మండల కార్యదర్శిగా ఎన్నిక కావడంతో పలువురు శుభాకాంక్షలు తెలిపారు..నూతనంగా ఎన్నికయిన కార్యదర్శి చాపల శ్రీను మాట్లాడుతూ..ప్రజా సమస్యలపై పోరాడుతానని,పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.




## బాలానగర్ ఏసీపీ, సీఐ లను మర్యాదపూర్వకంగా కలిసిన న్యాయవాది ఎల్ ఎస్ రావు



**బాలానగర్, మే 30 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలోని ప్రముఖ న్యాయవాది, టాక్స్ కన్సల్టెంట్ ఎల్.ఎస్. రావు శుక్రవారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డిని, ఇటీవల రాష్ట్ర డీజీపీ డా. జితేందర్ చేతుల మీదుగా ఉత్తమ ఎస్.హెచ్.ఓగా పరితోషకం అందుకున్న టి. నర్సింహా రాజును మర్యాదపూర్వకంగా వారి కార్యాలయంలో కలిసి ఘనంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా బిజెవైయం రాష్ట్ర నాయకులు అక్కినపల్లి సాయికుమార్ జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలియచేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. కొరడాల నరేష్**



**కూకట్ పల్లి, మే 30 (క్రైమ్ మిర్రర్) :** బీజేవైయం రాష్ట్ర నాయకులు అక్కినపల్లి సాయికుమార్ జన్మదిన సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ కొరడాల నరేష్ ఆయనకు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా కొరడాల నరేష్ మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, బిజెపి పార్టీలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆయన ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లంగటి నరేందర్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు శ్రీనాథ్, హరీష్ రెడ్డి, కూకట్ పల్లి డివిజన్ బీజేవైఎం అధ్యక్షులు అవినాష్ పటేల్, లోకేష్, సిద్ధార్థ్, దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.



## ఎక్సైజ్ ఆధ్వర్యంలో వాహనాల వేలం

**ప్రభుత్వానికి రూ. 3,60,495 ఆదాయం**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ప్రభుత్వ నిషేధిత నల్ల బెల్లం అక్రమంగా తరలిస్తూ ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడిన వాహనాలను శు క్రవారం కల్వకుర్తి ఎక్సైజ్ కార్యాలయంలో ఎక్సైజ్ అసిస్టెంట్ సూపర్వైజర్ సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు దీంట్లో 4 ఫోర్ వీలర్స్, 22 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోకు వేలం పాట నిర్వహించగా మొత్తం 27 వాహనాలకు గాను 22 వాహనాలు వేలంపాటలో దక్కించుకున్నారు. ప్రభుత్వం రూ.2,30,500 ఆదాయం నిర్ణయించగా వేలం పాట.. సేల్స్ టాక్స్ కలిపి మొత్తం రూ.3,60,495 రూపాయలు ఆదాయం వచ్చిందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సిఐ వెంకట్ రెడ్డి, ఎస్సై వివేక్, సిబ్బంది సిరాజ్, మాధవి, నార్య, భీమమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 1 రక్తదాన శిబిరం విజయవంతం చేయాలి

**యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి**



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** జూన్ 1 న మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందని నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి శు క్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.. ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు శిబిరం నిర్వహించడం జరుగుతుందని,నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న యువత,కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులుగా నియమకమైన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**ఏఐసీసీ , పీసీసీ పెద్దలకు ధన్యవాదాలు తెలిపిన రఘునాధ రాజు భాస్కరుని**



**మోటకొండూర్ క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా: రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులుగా (పిఏసి) నియామకమైన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి మోట కొండూరు మండల కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రఘునాథ రాజు భాస్కరుని శుభాకాంక్షలు తెలిపారు.రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులుగా బీర్ల ఐలయ్యని నియామకం చేసిన ఏఐసీసీ , పీసీసీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు . సమర్థవంతమైన నాయకుడు నిరంతరం పార్టీ కోసం ప్రజల కోసం పనిచేసే నాయకుడు ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకి త్వరలో జరగబోయే మంత్రి వర్గ విస్తరణలో కూడా మంత్రి పదవి రావాలని ఆకాంక్షించారు .

# ఘనంగా దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో



క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి: రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు 56వ జన్మదిన వేడుకలు మండలంలో సూరారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చల్లా రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచుతూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ తండ్రి ఆశయ సాధన కోసం రాజకీయాల్లోకి వచ్చి కులమతాలకు అతీతంగా అభివృద్ధి ధ్యేయంగా నియోజకవర్గాన్ని ముందుకు తీసుకెళ్తు తనదైన ముద్ర వేశారని తెలిపారు. పేద ప్రజలకు అండగా నిలుస్తూ ప్రతి ఒక్కరి హృదయాల్లో నిలిచిపోయారని అలాంటి శ్రీధర్ బాబు మరింత ఉన్నత పదవులు పొందాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడక ప్రతాపరెడ్డి, తులసి మహేష్ ముల్కల శ్రీనివాస్ రత్న చిన్నోళ్ల రాములు ఒడేటి లక్ష్మారెడ్డి ముల్కల సాంబశివరెడ్డి చల్ల మహేష్ మరియు గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బొడ్రాయి ప్రతిస్టాపనలో పల్లె రవి కుమార్ గౌడ్..

మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):- మండలంలోని ఇందుర్తి గ్రామంలో బొడ్రాయి ప్రతిస్టాపనకు, తెలంగాణ రాష్ట్ర తొలి కల్లుగీత కార్పొరేషన్ తొలి చైర్మన్ పల్లె రవి కుమార్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.. గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కోరుకున్నారు.. స్థానిక మాజీ ఎంపిటిసి ఊరిపక్క సరితనాగేష్, రవి కుమార్ గౌడ్ ను శాలువాతో సన్మానించారు.. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు యూసుఫ్ అలీ, ఏరుకొండ అబ్బయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు అశోక్ గౌడ్, ఐతగోని యాదగిరి గౌడ్, లపంగి బిక్షం, మాజీ వార్డు సభ్యుడు ఐతగోని గణేష్, దొడ్డి శ్రీనివాస్, హుస్సేన్, చేపూరి సైదులు, కుంభం రవీందర్ రెడ్డి, సీపీఎం నాయకులు ఏర్పుల యాదయ్య, ఐతగోని రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు..



# బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు ప్రజలకు అండగా ఉంటుంది

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు విసిగిపోయారు

కార్పొరేటర్ లతో క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి, మే 30 (క్రైమ్ మిర్రర్) : కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు విసికెత్తిపోయారని, ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నియోజక వర్గ కార్పొరేటర్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా కాంగ్రెస్ నాయకులు ప్రజలను ఎంతో వేదిస్తున్నారు అని, వీరి అరాచకాలకు ప్రజలు బలి అవుతున్నారు అని, వారికి అండగా ఉండాలి అని తెలిపారు. బిఆర్ఎస్ పరిపాలన లో కెసిఆర్ నాయకత్వం లో ఎప్పుడు కూడా ఇలాంటి అరాచకాలు జరగలేదు అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నిరుపేదలకు ఎప్పుడూ అండగా ఉంటుందని అని అన్నారు.



ఈపాటికే ప్రజలు కాంగ్రెస్ పాలనలో విసుగెత్తి పోయారు అని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారికి ధైర్యం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్లు ముద్దమ్ నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, సబియా గౌసుద్దీన్, మహేశ్వరి శ్రీహరి, పగడాల శిరీష బాబురావు, మందడి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్, పగడాల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ కళాశాలలు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి విద్యార్థులనుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు

అధిక ఫీజులను అరికట్టడానికి ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలి

సెక్రటరీ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారికి వినతి పత్రం అందించిన ఎన్ ఎస్ యు ఐ నాయకులు గొల్ల జాన్

కూకట్ పల్లి, మే 30 (క్రైమ్ మిర్రర్) : తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రైవేట్ కళాశాలలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ వారి రక్తాన్ని తాగుతున్నారని ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు గొల్ల జాన్ అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ విద్యార్థి విభాగమైన ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రైవేట్ కళాశాలలో అధిక ఫీజులు వసూలు అట్టి కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని సెక్రటరీ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారికి వినతి పత్రం అందించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకులు గొల్ల జాన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్య పేరిట ఒక మాఫియా లాగా దోపిడీ చేయడం జరుగుతుందని, పలు కార్పొరేట్ కళాశాలలలో అధిక ఫీజులు వసూల్ చేస్తూ అలాగే అధిక ధరలకు పుస్తకాలు అమ్ముతున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పుస్తకాల అమ్మడం నేరం, కానీ ఈ కళాశాలలో దానికి గవర్నమెంట్ కు వ్యతిరేకంగా పిల్లల తల్లిదండ్రుల రక్తం తాగుతూ వారిని మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. దీనివల్ల తెలంగాణ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటే కుల, మతాలకు అతీతంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తుందని అన్నారు. కళాశాలలు చేసే దోపిడి వల్ల అమాయకమైనటువంటి తల్లిదండ్రులు వీరి మాయలో పడుతూ మోసపోతున్నారు. కావున మీరు రాబోయే



విద్యా సంవత్సరం 2025బి 2026 కు వీటిని అరికట్టడానికి ఒక విద్యా చట్టాన్ని అమలు చేయాలని మనవి చేశారు. అలాగే మన ప్రభుత్వ కళాశాలలు కూడా మంచి విద్యను అందిస్తున్నటువంటి విషయం వారికి తెలియజేయాలి. సెక్రటరీ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కే కళాశాలపై కళాశాలపై తక్షణమే చర్యలు తీసుకుంటామని అన్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఆగమైతున్నటువంటి విద్యను కాపాడుతూ ఈ కార్పొరేట్ కళాశాలలో చేస్తున్నటువంటి విద్య మాఫియాను వెంటనే అరికట్టాలని వారు విన్నపం చేశారు.

# ఎవరెస్ట్ బేస్ క్యాంప్ ఎక్కిన తెలంగాణ డాక్టర్లు

కూకట్ పల్లి, మే 30 (క్రైమ్ మిర్రర్) : తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నగరం కూకట్ పల్లి కి చెందిన పదిమంది డాక్టర్లతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు డాక్టర్ వంశీ రెడ్డి తన డాక్టర్ల బృందంతో కలిసి నేపాల్ దేశం నుండి ట్రెక్కింగ్ చేస్తూ ఎవరెస్ట్ బేస్ క్యాంప్ చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 29 న ఎవరెస్ట్ డేను పురస్కరించుకొని నేల మట్టం నుండి ఎవరెస్ట్ బేస్ క్యాంప్ 5364 మీటర్లు ఎక్కగా అక్కడి నుండి కాలపత్తర్ 5555 మీటర్ల ఎత్తు ఎక్కామని తెలిపారు. ఎవరెస్ట్ డే సందర్భంగా చేరుకున్నందుకు వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎవరెస్ట్ శిఖరము ఎక్కే బేస్ క్యాంప్ వద్ద జాతీయ జెండాను ఎగరవేసేందుకు అక్కడకు చేరుకున్నట్లు ఫోన్ లైన్లో తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కేదర్ వంశీధర్, డాక్టర్ ప్రదీప్ రెడ్డి, డాక్టర్ కమలాకర్, డాక్టర్ పవన్, డాక్టర్ రమేష్, డాక్టర్ కృష్ణ, డాక్టర్ శివ, డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.



## బండి శ్రీనివాస్ కు అభినందనలు

సూరారం గ్రామస్తులు



**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** మహాదేవపూర్ మండలం సూరారం గ్రామానికి చెందిన బండి శ్రీనివాస్ గ్రామ పాలన అధికారుల అర్హత రాత పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో 76 ర్యాంక్ జిల్లా స్థాయిలో రెండవ ర్యాంక్ సాధించడం జరిగింది. గతంలో కాటారం %ఎ=ా% గా పని చేసి, %ఎ=ా% వ్యవస్థ రద్దు తో మున్సిపల్ శాఖకు బదిలీ కాబడిన శ్రీనివాస్ ప్రస్తుతం భూపాలపల్లి మున్సిపాలిటీలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నాడు. జిల్లా స్థాయిలో రెండవ ర్యాంక్ సాధించిన శ్రీనివాస్ ను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తోటి ఉద్యోగులు మరియు సూరారం గ్రామస్తులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## రజతోత్సవ సభకు తరలిరావాలి: టీయూడబ్ల్యూజే (హెచ్- 143) జిల్లా కార్యదర్శి మూడ వేణు




**చిట్యాల క్రైమ్ మిర్రర్:** హైదరాబాద్ జలవిహార్ లో శనివారం జరగనున్న తెలంగాణ జర్నలిస్టు ఫోరం రజతోత్సవ సభ కు జర్నలిస్టు సమాజం స్వచ్ఛందం గా తరలివచ్చి జయప్రదం చేయా లని టీయూడబ్ల్యూజె( హెచ్ 143) నల్లగొండ జిల్లా కార్యదర్శి మూడ వేణు కోరారు. చిట్యాలలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ టీజెఎఫ్ ఆవిర్భవి%శీ%చి ఈనెల 31 తో 25 సంవత్సరాల ను పూర్తి చేసుకుంటున్న సందర్భంగా రజితోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లో జలవిహార్ లో నిర్వహించే రజతోత్సవ సభకు జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ గౌడ్ ఆదేశాల మేరకు నల్లగొండ జిల్లా నుండి జర్నలిస్ట్ సోదరులు పెద్ద ఎత్తున కదలి రావాలని వారు పిలుపుని చ్చారు. 2001 మే నెలలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమమే ఊపిరిగా టీజెఎఫ్(తెలంగాణ జర్నలిస్టు ఫోరం) ఆవిర్భవించింద న్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో టిజెఎఫ్ ముందు వరుసలో నిలబడి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించిందన్నారు.

# పెంచి పోషించింది బిఆర్ఎస్ పార్టీనే

- కపిహెచ్బి కాలనీలో చేపట్టిన అక్రమ నిర్మాణాలకు అండ ఉన్నది మీ అనుచరులు కదా...?
- కాంగ్రెస్ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి



**బాలానగర్, మే 30 (క్రైమ్ మిర్రర్) :** పది సంవత్సరాలుగా భారత రాష్ట్ర సమితి పార్టీలో పెంచి పోషించింది నీవే, వాళ్లకు వెన్నతో పెట్టి విద్య నేర్పించావు, అంతటికీ కారణం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావే అని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఉరుము ఉరిమి మంగళం మీద పడ్డట్టు, తప్పులు చేసేది మీరు, మీద నుండి కాంగ్రెస్ పార్టీ అని అనవసరంగా నోరు పారేసుకుంటున్నారని అన్నారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వెల్లడించిన విషయాలన్నీ అబద్ధమే అన్నారు. మీడియా మైకు గొట్టాలు కనిపించగానే ఎమ్మెల్యేకు ఎక్కడ లేని పూనకం వస్తుందని పేర్కొన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కూకట్ పల్లి ఎమ్మెల్యే అనుచరులు చేసిన అక్రమ నిర్మాణాల వెలికి తీస్తే బండారం బయటపడుతుందన్నారు. ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు సతీష్ అరోరా కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో చేపట్టిన అక్రమ నిర్మాణాలు కోకొల్లలు. అప్పుడు ఎమ్మెల్యేకు తన అనుచరుల ఆగడాలు కనిపించలేదా అని ప్రశ్నించారు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి రాజభోగాలు అనుభవించి ఇప్పుడు ఏమీ లేకపోవడంతో పిచ్చి లేస్తుందన్నారు. ఎమ్మెల్యే అనుచరులే కాకుండా బిఆర్ఎస్ కార్పొరేటర్లు సైతం అనేక ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టి విపరీతంగా డబ్బు సంపాదించుకున్నారని పేర్కొన్నారు.

# ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- దోమల నివారణ పట్ల అవగాహన ర్యాలీలో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్




**కూకట్ పల్లి, మే 30 (క్రైమ్ మిర్రర్) :**ప్రతి ఒక్కరూ తమ ఇంట్లో చుట్టుప్రక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. వర్షాకాలం నేపథ్యంలో జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఆదేశాలమేరకు శుక్రవారం పైలెట్ ప్రోగ్రాంలో భాగంగా కూకట్ పల్లి సర్కిల్ లో ఉన్న మూడు ఏఎల్ ఓ యూనిట్ల సిబ్బందితో కలిసి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో దోమల నివారణ పట్ల ప్రజలలో అవగాహన వచ్చేందుకు ర్యాలీ నిర్వహించడం నిర్వహించారు. ఈ ర్యాలీ కి ముఖ్యఅతిధిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పాల్గొని, ఎంటమాలజీ ఎ.ఇ తేజశ్రీ, సిబ్బందితో కలిసి ప్లకార్డులు పట్టుకుని పాదయాత్ర చేస్తూ పర్యటించి అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా గుంతలలో, డ్రమ్ములలో నిల్వఉన్న నీటిలో దోమల మందు పిచికారీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నిల్వ ఉన్న నీటిలోనే లార్వా పెరిగి దోమల వ్యాప్తి జరిగి, విషజ్వరాలు, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే అవకాశం ఉంది కావున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మన ఇంటి పరిసరాలలో గుంతలు, కూలర్స్, పూల కుండీలు, డ్రమ్ములు, టైర్లు, పగిలిపోయిన ప్లాస్టిక్ బకెట్లు, మట్టి కుండలు, బిల్డింగ్ పైన ఉండే సింటెక్స్, సిమెంటు గోళాలు మొదలగు వాటిలో నిల్వఉన్న నీటిని వారానికి ఒకసారైనా తొలగించాలని అన్నారు. దోమలు గుడ్లు పెట్టి గుడ్డు నుండి దోమగా రూపాంతరం చెందడానికి వారం రోజుల సమయం పడుతుంది. కాబట్టి ఈ వారం రోజుల లోపల ఆ దోమ యొక్క కాలా చక్రాన్ని మనం బ్రేక్ చేసి, దోమల ఉత్పత్తిని అరికట్టవచ్చు కాబట్టి ప్రతి శుక్రవారం డ్రై డే పాటిస్తూ నీటి నిల్వలను తొలగించాలని అన్నారు. అదేవిధంగా ప్రతి ఇంటికి వెళ్లి నీటి నిల్వలను తనిఖీ చేసే ఎంటమాలజీ సిబ్బందికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కార్పొరేటర్ తెలియజేశారు. దోమ కాటు ద్వారా మనకి డెంగ్యూ జ్వరం, మలేరియా జ్వరం, చికెన్ గున్యా, మెదడువాపు, బోదకాలు వచ్చే అవకాశం ఉంది కాబట్టి ప్రజలందరూ మీ కాలనీకి వచ్చే ఎంటమాలజీ సిబ్బందికి సహకరించి వారిచ్చే సూచనలు పాటించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, జి.రవి, సి హెచ్. భాస్కర్, యాదగిరి, రాజుగౌడ్, ఎంటమాలజి సూపర్వైజర్లు డి.నరసింహులు, సి హెచ్. నరేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లింకు రోడ్లు వేయాలనీ చీకటిమామిడిలో రైతులు నిరసన

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండలములోని చీకటిమామిడి గ్రామం నుండి చొల్లేడు వరకు,పలివెల నుండి చీకటిమామిడి వరకు లింకు రోడ్లు లేక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారనీ,వెంటనే లింకు రోడ్లు వేయాలని డిమాండ్ చేస్తూ చీకటిమామిడి గ్రామంలో రైతులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు..రైతులు ,యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పథకంలో సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి, రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలి

- పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ పరిరక్షణకై ఐక్యంగా పోరాడి కాపాడుకుందాం
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహా





**భువనగిరి, మే 30(క్రైమ్ మిర్రర్):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని, రోజు కూలీ 600 రూపాయలు చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం ఎత్తివేయాలని కుట్రలను చేస్తున్నదని ఈ కుట్రలకు వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా పోరాడి చట్టాన్ని పరిరక్షించుకుందామని వారు పిలుపునిచ్చారు. శుక్రవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఉపాధి హామీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, చట్టపరి రక్షణ కోసం వందలాది మంది కార్మికులతో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అనంతరం జిల్లా పరిపాలన అధికారి జగన్ కి మెమోరాండం ఇచ్చిన అనంతరం ధర్నాలో పాల్గొన్న కార్మికులను ఉద్దేశించి నర్సింహ మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు కూలీల సంఖ్య పెరుగుతుంటే మోడీ ప్రభుత్వం మాత్రం బడ్జెట్లో 2.50 లక్షల కోట్ల రూపాయలు కేటాయించవలసి ఉంటే 86 వేల కోట్ల రూపాయలు కేటాయించడం ఎట్లా కరెక్ట్ అని ప్రశ్నించారు. నిధులు తగ్గించడం, పని దినాలు తగ్గించడం, జాబ్ కార్డులు ఇవ్వకపోవడం, కూలీ రేటు పెంచకపోవడం, చట్టంలో ఉన్న వాటిని అమలు చేయకుండా మౌలిక వసతులను తగ్గించడం మోడీ ప్రభుత్వం నిత్యము కొనసాగిస్తుందని ఆవేదన వెలిబుచ్చారు. కొత్త కొత్త జీవోలు తీసుకొచ్చి ఉపాధి హామీ పనులకు పోతే డబ్బులు రావని భయాన్ని కార్మికులలో సృష్టిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ విధానాలను అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకించాలని అన్నారు. మున్సిపల్ పట్టణాల్లో, నగర పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం పనులను ప్రారంభించి పేదలకు, వ్యవసాయ కూలీలకు పనులు కల్పించాలని, జిల్లా వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని, ఉపాధి హామీలో పనిచేస్తున్న బార్యాభర్తలకు గడ్డపార, తట్ట, పారా, కొడవలి, గొడ్డలి వంటి పనిముట్లు ఇవ్వాలని, పని ప్రదేశంలో కార్మికులకు తాగడానికి మంచినీరు ప్రతి గ్రామ పంచాయతి నుండి విధిగా అందించాలని కోరారు. పని ప్రదేశంలో నీడ కోసం టెంట్, ప్రమాదంలో గాయపడితే చికిత్స కోసం మెడికల్ కిట్టు ఏర్పాటు చేయాలని, 2025 జనవరి నుండి బందు చేసిన (నిలుపుదల చేసిన) నూతన జాబు కార్డులను దరఖాస్తు చేసుకున్న వారందరికి ఇవ్వాలి, జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 164 ఫీల్డ్ అసిస్టెంట్ల పోస్టులను, ఖాళీగా ఉన్న ఏ.పి.ఓ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. పని ప్రదేశంలో కూలీలను రోజుకు రెండు సార్లు ఫోటో తీసే విధానాన్ని రద్దు చేయాలి డిమాండ్ చేశారు. రానున్న కాలంలో ఈ డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని కొనసాగిస్తామని నర్సింహ పాలకులను హెచరించారు.

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఇప్పటికైనా సమ్మర్ అలవెన్సులు, నాలుగు కిలోమీటర్ల దూరం దాటితే లోకల్ ఆటో చార్జీలు చట్ట ప్రకారం ఇవ్వాలని, ఆధార్ కార్డుతో లింక్, ఆన్ లైన్ పేమెంట్ చెల్లింపులు, కొలతల ఆధారంగా వేతనాలు ఇచ్చే పద్ధతిని రద్దు చేయాలని అన్నారు. కార్మికులు చేసిన పనికి వారం వారం పే స్లిప్పులు ఇవ్వాలని, ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి, ఫీల్డ్ అసిస్టెంట్లను పర్మినెంట్ చేసి వారి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. వాచర్లను, సీనియర్ మేట్లను ప్రత్యేకంగా గుర్తించాలని, సంవత్సరం మొత్తం పనులు కల్పించాలని, అర్హత కలిగిన వారికని ఎఫ్.ఏ.లు గా ప్రమోషన్ సూచించారు. పని ప్రదేశంలో ప్రమాదం జరిగి కార్మికులు గాయపడితే ఏ ఆసుపత్రికలోనైనా ఉచిత వైద్యం చేయించాలని, పని చేయని రోజులలో కూడా కూలీ డబ్బులు చెల్లించాలని, పని ప్రదేశంలో ప్రమాదం జరిగి మరణిస్తే 25 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. పని కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పని ఇవ్వకుంటే చట్ట ప్రకారం నిరుద్యోగ భృతి చెల్లించాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో ఎంపిక చేసిన 10,517 మందికి వెంటనే డబ్బులు ఇవ్వాలని, 20 గుంటల లోపు భూమి ఉన్న ప్రతి పేద కుటుంబాన్ని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో ఎంపిక చేసి 12 వేల రూపాయలు ఇవ్వాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన సోషల్ ఆడిట్ కమిటీలో వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధులకు కూడా అవకాశం కల్పించాలని కోరారు. కార్మికులు ఐక్యంగా ఉన్నప్పుడు మాత్రమే సమస్యలు పరిష్కారం అవుతాయని ఆ సమస్యల పరిష్కారం కోసం గ్రామస్థాయి నుండి ఢిల్లీ వరకు ఉధృతంగా పోరాటాల నిర్వాహణకు సిద్ధం కావాలని యాదగిరి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు, జిల్లా సహాయ కార్యదర్శులు సిర్పంగి స్వామి, గుంటోజు శ్రీనివాస్ చారి, పల్లెర్ల అంజయ్య, కూకుట్ల చొక్కా కుమారి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొలగాని జెరాములు, జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ పాల్గొని మాట్లాడగా. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వీర్లపల్లి ముత్యాలు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జూకంటి పౌల్, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ బాలయ్య, కొండాపురం యాదగిరి, సిలివేరి ఎల్లయ్య, దొడ్డి బిక్షపతి, బోయ యాదయ్య, మెతుకు అంజయ్య, మానె సాలయ్య, బొమ్మకంటి లక్ష్మీనారాయణ, వల్లంబట్ల శ్రీనివాసరావు, చింతకాయల నర్సింహ, గాడి శ్రీనివాస్ తో పాటు జిల్లా నాయకులు కొక్కొండ లింగయ్య, జంగయ్య, పబ్బోజు రాధమ్మ , రామలీల, యాదమ్మ, లక్ష్మమ్మ, అనురాధ, పద్మ, బుచ్చమ్మ, సరూప తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ జేఏసీ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ ముందస్తు అరెస్ట్....

- అక్రమ అరెస్ట్ లకు భయపడేది లేదు
- చింతపల్లి శ్రీనివాస్ గౌడ్....



**దేవరకొండ టౌన్ మే 30 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** శుక్రవారం రోజు ఉదయం రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ ను ముందస్తు అరెస్టు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గత రెండు సంవత్సరాలుగా 4500 కోట్ల రూపాయల రియంబర్స్మెంట్, స్కాలర్షిపల బకాయిలు మరియు నిరుద్యోగ సమస్యలు అనేకం ఉన్నాయని దీనిపైన ధర్నా చేస్తారన్న ఉద్దేశం తోటి ముందస్తు సమాచారంతో దేవరకొండ పోలీసు వారు అరెస్టు చేశారు ఈ ధర్నాలో పాల్గొని ప్రభుత్వాన్ని ఎండగట్టి ప్రజలకు వివరిస్తే ప్రభుత్వము యొక్క బండారం బయటపడుతుందనే కారణం తోటి ముందస్తు అరెస్టు చేశారు. ఈ అక్రమ అరెస్టులకు భయపడేది లేదనీ, ప్రజా సమస్యల కోసం ,విద్యార్థి సమస్యల కోసం దేనికైనా సిద్ధమని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## ప్లాస్టిక్ హెూల్సేల్ దుకాణాలపై మున్సిపాలిటీ అధికారుల రైడింగ్

- ప్లాస్టిక్ ఉత్పత్తులు నిలువ ఉంచిన , పంపిణీ చేసిన జరిమానాలు విధించబడును
- దేవరకొండ మున్సిపల్ కమిషనర్....

**దేవరకొండ టౌన్ మే 30 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు ఒకసారి వాడిపారేసే సింగిల్ యూస్ ప్లాస్టిక్ మీద పట్టణ పరిధిలో ఉన్న హెూల్సేల్ దుకాణదారుల వద్ద ప్లాస్టిక్ రైడింగ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ మాట్లాడుతూ.... ఇకపై ఈరోజు నుండి దేవరకొండ పరిసర ప్రాంతాలలో ప్లాస్టిక్ ఉత్పత్తులు, స్టాక్ చేసినా, పంపిణీ చేసినా డిస్ట్రిబ్యూటర్ స్థాయిలో రూ. 25-50 వేలు జరిమానాతో పాటు సీజ్ చేసిన ఉత్పత్తులపై కేజీకి 10 రూపాయల చొప్పున పెనాల్టీ వేయడం జరుగుతుంది.. ఇక, వీధి వ్యాపారులు ప్లాస్టిక్ క్యారీ బ్యాగులుల వినియోగిస్తే రూ. 2500 నుంచి రూ. 5 వేల వరకు జరిమానా పడనుంది.. దుకాణాలు, సంస్థలు, మాల్స్ లాంటి చోట సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తులు విక్రయిస్తే రూ. 20 వేల నుంచి రూ. 40 వేల జరిమానా వసూలు చేయడం జరుగుతుంది.. అంతేకాదు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తుల రవాణా చేస్తే రూ. 25 వేల నుంచి రూ. 50 వేల జరిమానా పడనుంది.కావున పట్టణ వ్యాపారవేత్తలు మరియు పట్టణ ప్రజలు ఇటువంటి ప్లాస్టిక్ ను నిషేధించగలరని కోరడం జరిగింది.....ఇట్టి ప్లాస్టిక్ రైడింగ్ లో భాగంగా సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ , ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ సక్కు నాయక్, వార్డ్ ఆఫీసర్లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు



# ముఖ్యమంత్రి వ్యాఖ్యలు అర్ధరహితం..

**పాకిస్తాన్ ఒప్పుకున్న కాంగ్రెస్ ఒప్పుకోవడం లేదు**

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్**

**క్రైమ్ మిర్రర్ పెగడపెల్లి:** ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్తాన్ కు జరిగిన ధన, మాన, ప్రాణ నష్టాన్ని పాకిస్తాన్ ఒప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ మాత్రం ఒప్పుకోవడం లేదని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపల్లి సత్యమ్ విమర్శించారు. పహాల్గామ్ సంఘటన జరిగి పదిహేను రోజులు గడువక ముందే పాకిస్తాన్ లోని తొమ్మిది తీవ్రవాద స్థావరాలను పెల్చివేసి పదకొండు ఎయిర్ బేస్ లను కూల్చివేచి 170 మందికి పైగా తీవ్రవాదులను మట్టి కరిపించి నలభై రెండు మంది పాక్ ఆర్మీని చంపి తగిన బుద్ది చెప్పితే పాకిస్తాన్ కాళ్ళ బేరానికి వస్తే సీజ్ ఫైర్ చేసినందుకు కాంగ్రెస్ పార్టీకి వచ్చిన నొప్పి ఏంటని ప్రశ్నించారు.కాంగ్రెస్ హయాంలో చైనా ఆక్రమించిన భారత భూభాగాన్ని నరేంద్ర మోదీ హయాంలో జరిగినట్లు ముఖ్యమంత్రి హెూదాలో తప్పుడు ప్రచారం చేయడం దేశాన్ని అవమానించడమేనని వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.సీజ్ ఫైర్ విషయంలో ఏదేశం ప్రమేయం లేదని ప్రధానమంత్రి, హెూమ్ శాఖ మంత్రి, రక్షణ శాఖ మంత్రి స్పష్టంగా చెప్పినప్పటికి అదే విషయాన్ని కాంగ్రెస్ నాయకులు పదే పదే వల్లే వేయడం స్వదేశాన్ని అవమానించడమేనని అన్నారు. భారత్ జోడో యాత్రలో భాగంగా చివరి రోజున జమ్ము కాశ్మీర్ లో ఉగ్రవాదులను దగ్గరినుండి చూశానని వాళ్లు నాతో మాట్లాడాలని అన్నారని చేసిన వ్యాఖ్యలు దేనికి సంకేతమో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పాకిస్తాన్ కు చెందిన ఉగ్రవాదులకు భారత్ లో ఉన్న కాంగ్రెస్ నాయకులు ఏమైనా అన్నదమ్ముల కొడుకులా అని ప్రశ్నించారు. ఉగ్రవాదుల గురించి మాట్లాడే కాంగ్రెస్ నాయకులు



ఉగ్రవాదులు రాహుల్ ను కలిసి మాట్లాడాలి అన్న విషయంలో ఎందుకు స్పందించడం లేదన్నారు.దేశ సైనికులను అవమానిస్తున్న కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సైనికులకు స్వేచ్ఛ లేదని కాల్పులు జరపాలంటే ప్రభుత్వ అనుమతి తప్పనిసరని అందుకే వేలాది సైనికులు మరణించారని అన్నారు. ఇంటి దొంగను ఈశ్వరుడు అయినా పట్టలేడు అన్న చందంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహారం ఉందని ఎద్దేవాచేశారు.పాకిస్తాన్ తో యుద్ధం ఎందుకు జరుపలేదని ప్రశ్నించిన రాహుల్ ఇందిరమ్మ హయాంలో పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో ఇందిరాగాంధీ నిర్ణయం భేష్ అంటున్న రాహుల్ మరి అదే సమయంలో పాక్ ఆక్రమిత కాశ్మీర్ ను ఎందుకు స్వాదీనం చేసుకోలేదో సమాధానం చెప్పాలన్నారు. దేశ రక్షణకు సంబందించిన రహస్యాలు గోప్యంగా ఉంచుతారని అవి ఎవరికి చెప్పాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు పాకిస్తాన్ లో ఎక్కువ ట్రెండ్ అవుతున్నాయంటే కాంగ్రెస్ పార్టీలో పాకిస్తాన్ ప్రేమికులు ఎక్కువగా ఉన్నారని అర్ధం అవుతుందని అన్నారు..రాహుల్, రేవంతుల రాశిఫలాలు ఫలాలు ఒక్కటేనని వారికి శనిగ్రహం సోకిందని అందుకే మతి భ్రమించినట్లు మాట్లాడుతున్నారని ఎద్దేవాచేశారు.

# తెలంగాణ ఉద్యమకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి : బత్తుల సోమయ్య

**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** తెలంగాణ ఉద్యమకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఖమ్మం కలెక్టర్ ఆఫీస్ లో పాలన అధికారి అరుణ కుమారి కి తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య అధ్వర్యంలో ఉద్యమకారులు మెమోరాండం అందించారు.ఈ సందర్భంగా బత్తుల సోమయ్య మాట్లాడుతూ పది సంవత్సరాల బిఆర్ యస్ పాలన లో ఉద్యమకారుల ఆశలను అడియాశలు చేసిందని తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ ఋణం తీర్చుకోవాలని ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి బత్తుల సోమయ్య అన్నారు. ఉద్యమకారుల సమస్యలను మొమోరాండం రూపంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయ అధికారులకు అందజేశారు.కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఉద్యమకారులకు అమరవీరుల కుటుంబాలకు ఇచ్చిన హామీలు నేరవేర్చుతారని కాంగ్రెస్ పార్టీని గెలిపించి అధికారం అప్పగించామన్నారు.ఆనాటి నుండి హామీలు అమలు చేస్తారని కొండత ఆశతో ఎదురుచూస్తూన్నామని కేసిఆర్ కుటుంబం ఉపయోగం లేని ప్రాజెక్టుల పేరుతో కమీషన్ల కోసం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి ఉద్యమకారులను విస్మరించారన్నారు.మీరూ ఆ బాటలోనే నడవద్దని తక్షణమే ఉద్యమకారులకు ఒక కార్పోరేషన్ ఏర్పాటు చేసి ఉద్యమకారుల డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యమకారులు రాష్ట్ర



నాయకులు కొయ్య వెంకటనారాయణ పాలకుర్తి కృష్ణ ఫక్రుద్దీన్ జిల్లా అధ్యక్షులు అంబల రామారావు జిల్లా ప్రధాన కార్యదర్శి అంగిడి బిక్షం జిల్లా నాయకులు అయితే గాని జనార్ధన్ తేలూరి వెంకటేశ్వర్లు తునుగుపాటి చారి అఫ్జల్ జూని అశోక్ సింగ్ ఉల్లోజు వెంకన్న ఉల్లంగి పద్మ కుక్క సత్యం బొల్లి కొండ పాపయ్య రాజేష్ నాయక్ బోయినపల్లి రామాంజనేయులు కుర్రి ముత్తయ్య వడ్డెబోయిన వెంకటేశ్వర్లు ఎల్లు రామస్వామి జంపని అంజయ్య కాలింగ్ గురవయ్య కల్వకుంట్ల లత తుడుం వీరబాబు కూరపాటి కృష్ణమూర్తి తాప్సీ లింగయ్య గార్ల శేఖర్ గజ్జల ఎల్లయ్య బండి వెంకన్న చెరుకూరి శ్రీలక్ష్మి పెద్దపాక విజయ్ పుల్లూరి చంద్రకళ జొన్నాడ సింధు బత్తుల సుమతి గుడ్ల సావిత్రి సీతారత్నం అరుణ తదితరులు ఉద్యమకారులు పాల్గొన్నారు.

# మద్యం షాపు ప్రక్కన పాఠశాలకు అనుమతులు ఎలా ఇస్తారు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** భావి భారత పౌరుల భవిష్యత్తుతో విద్యాశాఖ అధికారులు చెలగాటమాడుతున్నారని, మద్యం షాప్ పక్కనే పాఠశాలకు ఏలా అనుమతులు ఇస్తారని, పాఠశాలకు సంబంధించి క్రీడా మైదానం కూడా లేదని ప్రశ్నించిన బిజెపి నాయకులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి. బడంపేట్ కార్పొరేషన్ పరిధిలో వైన్స్ షాపు పక్కనే ప్రైవేట్ పాఠశాలలు నడుస్తున్నాయని ఇది పిల్లల భద్రతకు, అభివృద్ధికి




పూర్తిగా విరుద్ధమని, ఈ విషయంపై మండల విద్యాశాఖ అధికారికి ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందించడం లేదని, ఎటువంటి నియమ నిబంధనలు పాటించకుండా వైన్ షాపు పక్కనే పాఠశాలలకు అనుమతులు ఎలా ఇస్తారని దీనివలన విద్యార్థులకు ఏదైనా హాని జరిగితే ఎవరిది బాధ్యతని, పాఠశాల పక్కన మద్యం షాపులు ఏర్పాటైన, మద్యం షాప్ ప్రక్కన పాఠశాలలు ఏర్పాటు చేసిన ప్రజాప్రతినిధులతో, పార్టీ నాయకులతో కలిసి పోరాడుతామని రామకృష్ణారెడ్డి తెలిపారు.

# అంగరంగ వైభవంగా డాక్టర్ పులిపాటి ప్రసాద్ జన్మదిన వేడుకలు

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** తెలుగు రాష్ట్రాలలో వినూత్న ఆలోచనలు, ప్రజల పట్ల మమకారం, నిస్వార్థమైన సేవలతో పేరుపొందిన డాక్టర్ పులిపాటి ప్రసాద్ జన్మదిన వేడుకలు ఈసారి అత్యంత ఘనంగా, హృద్యంగా నిర్వహించ బడ్డాయి. ప్రజా హితాన్ని లక్ష్యంగా చేసుకుని అనేక సామాజిక కార్యక్రమాలకు నేతృత్వం వహిస్తూ, నిరంతర ప్రజాసేవలో



తలమునకలుగా ఉన్న డాక్టర్ పులిపాటి ప్రసాద్, రాజకీయ వర్గాల్లోనూ, సామాజిక కార్యకర్తల్లోనూ అపారమైన అభిమానాన్ని సంపాదించుకున్నారు. మొన్నటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కాలం నుంచి నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరకు ప్రభుత్వాల్లో మార్పులు వచ్చినా, ఆయన్ను ఆదరించే తత్వం మారలేదు. అందరి మిత్రుడిగా, అజాతశత్రువుగా, మానవతావాదిగా ఆయన గుర్తింపు పొందారు. ఈ జన్మదిన మహెూత్సవానికి ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతోపాటు ప్రముఖులు కొండబాల కోటేశ్వరరావు, చిన్నికృష్ణారావు, పసుమర్తి చంద్రరావు, నిరంజన్ రెడ్డి, కాటం రమేష్, శ్రీనివాసరావు, దీపక్ చౌదరి, ఎం.ఇ. రావు, డోకుపర్తి సుబ్బారావు, అడ్వకేట్ శ్రీనివాస రావు, ఖదీర్, పద్మజా రెడ్డి, మండడపు శ్రీనివాస రావు, ఖాసీం షేక్, కొత్త వెంకటేశ్వర రావు, కౌన్సిలర్ రామ్మోహన్, వజినేపల్లి శ్రీనివాస రావు, తట్టి నెహ్రూ గౌడ్, మేళ్లచెరువు వెంకటేశ్వర్లు, పాల్వంచ రామారావు తదితరులు ఈ వేడుకకు విచ్చేసి శుభాకాంక్షలు తెలిపారు. అతిథులంతా డాక్టర్ పులిపాటి సేవలను కొనియాడుతూ, ఆయన ఆరోగ్యం, ఆయుష్షు మరింత వృద్ధించాలంటూ కోరుకున్నారు. వేడుక అనంతరం ఆయన అభిమానులతో కలసి కేక్ కట్ చేశారు, శుభాకాంక్షల వర్షం కురిసింది.

**(బాలాపూర్ క్రైమ్ మిర్రర్):** టిపిసిసి అధికార ప్రతినిధి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రాకేష్, భాస్కర్ రెడ్డి, వినోద్ నాయక్ తదితరులు శుభాకాంక్షలు తెలపడం జరిగింది





## కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వామి గౌడ్ కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

**సంస్థాన్ నారాయణపూర్, మే 30(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలకూర్ల స్వామి గౌడ్-సుగుణమ్మ దంపతుల కుమారుడు నాగరాజుగౌడ్-సబిత దంపతుల వివాహము మంచాల, దండేటికర్ సర్పంచ్ గార్డెన్ లో వారి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ, చిలువేరు అంజయ్య, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, మారగోని శంకర్ గౌడ్, కొండ నవీన్ గౌడ్, పాలకూర లింగస్వామి గౌడ్, బానోతు కిరణ్ పాల్గొన్నారు.

## స్నేహిత ఉమెన్స్ ఆర్గనైజేషన్ నాలుగవ వార్షికోత్సవం సందర్భంగా మహిళా ప్రముఖులకు సన్మానం

**మహిళల రక్షణకు చట్టాలను కఠినంగా అమలు చేయాలి....**

**మహిళలు అని రంగాల్లో రాణించాలి.... స్నేహిత ఉమెన్స్ ఆర్గనైజేషన్ ఛైర్మన్ మాతంగి శైలజ**

**కోదాడ మే 30 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ: మహిళా సాధికారతే స్నేహిత ఉమెన్స్ ఆర్గనైజేషన్ కోదాడ లక్ష్యమని ఆర్గనైజేషన్ ఛైర్మన్ మాతంగి శైలజ అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలో స్నేహిత ఉమెన్స్ ఆర్గనైజేషన్ నాలుగో వార్షికోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో మహిళా చైతన్యం సాధికారత కోసం కృషి చేస్తున్న మహిళలను సన్మానించి మాట్లాడారు. మహిళల రక్షణకు చట్టాలను కఠినంగా అమలు చేయాలన్నారు. విద్యతోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని మహిళలు విద్యావంతులై ఆర్థిక స్వాలంబన సాధించి అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ సందర్భంగా కోదాడ పట్టణ సీఐ రజిత రెడ్డిని మున్సిపల్ కమిషనర్ రమాదేవి ప్రగతి మహిళా మండలి అధ్యక్షురాలు నూనె సులోచన రిటైర్డ్ ఎంప్లాయ్ యాతాకుల సుందర బాయమ్మలను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో స్నేహిత ఉమెన్ ఆర్గనైజేషన్ ఛైర్మన్ మాతంగి శైలజ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు పండు పద్మ ఆర్గనైజేషన్ ఇన్చార్జి నోసిన లావణ్య మునగాల మండల అధ్యక్షురాలు శైలజ తదితరులు పాల్గొన్నారు









# పుట్టిన ఊరి ఋణం తీర్చుకుంటున్న కుంభం ప్రీతిశ్రీ నివాస్ రెడ్డి..

**అమెరికాలో స్థిరపడి గ్రామాన్ని మరిచిపోని పుణ్యదంపతులు..**

**దేవాలయ నిర్మాణాలకు భారీ విరాళాలు..**

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** పుట్టిన ఊరు, కన్న ఋణాన్ని తీర్చుకుంటూ గ్రామంలో ఆదర్శ దంపతులుగా నిలిచారు కుంభం ప్రీతిశ్రీనివాస్ దంపతులు.. మండలంలోని ఇందూర్తి గ్రామానికి చెందిన ఈ పుణ్యదంపతులు కొన్ని ఏండ్ల క్రితమే అమెరికాలో స్థిరపడ్డారు.. భగవంతుడి దయతో వారు సమాజంలో ఉన్నతంగానే జీవిస్తున్నారు.. అయినప్పటికీ గ్రామం మీద వారికున్న ప్రేమ కన్నతల్లి ప్రేమను ప్రేరేపించింది.. ఉన్నదాంట్లోనే గ్రామ ఋణం తీర్చుకోవాలని ఆలోచించించిన భార్యభర్తలు, గ్రామంలో జరుగుతున్న బొడ్రాయి స్థాపన కోసం తమ వంతుగా ఐదు లక్షల రూపాయలను విరాళంగా అందించారు.. ఇదే కాకుండా అంతంపేట గ్రామంలో నిర్మిస్తున్న శివాలయం నిర్మాణానికి పదిహేను లక్షల రూపాయలని వీరు ఆర్థిక సహాయాన్ని అందించారు.. గ్రామంలో ఏ సమస్య



ఉన్నా మానవత్వ దృక్పథంతో స్పందిస్తూ, సేవలు చేస్తున్న ఈ దంపతులను గ్రామస్థులు కొనియాడుతున్నారు.. ఏ సమస్య వచ్చినా స్థానిక నాయకులు అయితగోని యాదగిరి గౌడ్ తరుపున ఈ దంపతులు గ్రామానికి కొండంత అండగా నిలుస్తూ సపోర్ట్ గా నిలుస్తున్నారు.. ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న ఈ దంపతులకు ప్రజలు నిరాజనాలు పడుతున్నారు.

# నేరుగా విత్తే వరి సాగు విధానం పై రైతులకు అవగాహన సదస్సు

**కోదాడ మే 30 క్రైమ్ మిర్రర్ :** కోదాడ: మండల పరిధిలోని గణపవరం గ్రామంలో వికసిత కృషి సంకల్ప అభియాన్ లో భాగంగా శు క్రవారం నేరుగా విత్తే వరి సాగు విధానంలో అధిక దిగుబడులు సాధించటం కృత్రిమ వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మృతిక శాస్త్రవేత్త అరిగెల కిరణ్ పాల్గొని రైతులతో మాట్లాడుతూ రైతులు తమ పొలాలలో నేరుగా విత్తే విధానం వలన రైతులకు అధిక లాభాలు వస్తాయని తెలిపారు రైతులు వారి వ్యవసాయ భూమిలో దమ్ము చేయటం గాని నారుమడి పెంపకం గాని నాట్లు అవసరం లేదని నీరు పెట్టడం కూలి ఖర్చులు సమయం ఆగవుతుందని తెలిపారు బాగా గాలి తగలటం వరుసలలో మొక్కలు విత్తనాల ఆదా అలాగే వేరు వ్యవస్థ బాగా ఉంటుందని దీనివలన పంట ఎక్కువ దిగుబడి వస్తుందని తెలిపారు దీనివలన వరిపంట కాలం కూడా తక్కువ ఏడు నెలల పది రోజుల్లో పంట చేతికి వచ్చి అధిక దిగుబడి ఎక్కువ ఆదాయం వస్తుందని తెలిపారు నేరుగా విత్తే విధానం వలన చీడ



పీడల సమస్య తక్కువని వాతావరణ పరిరక్షణ తక్కువ కాలుష్యం వాయువుల ఉత్పత్తి మెరుగైన నేల భౌతిక సేంద్రీయ రసాయన స్థితి ఉంటుందని తెలిపారు అలాగే ఎస్బిఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు నేరుగా విత్తే వరి సాగు విధానంపై డెమో ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఇర్ల సీతారాం రెడ్డి గ్రామ పెద్దలు కామిశెట్టి నరసింహారావు ఇర్ల నారపరెడ్డి ఇర్లా లక్ష్మారెడ్డి జాబిశెట్టి నాగప్రసాద్ పొశంశ్రీనివాసరావు అనసూరి చిన్నపరెడ్డి పొట్ట మట్టయ్య ఏఈవో ఝాన్సీ ఏవో రజిత ఏ ఐ ఏ ఆర్ మానసా గ్రామ రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# గ్యాస్ సిలిండర్ లీకేజ్ తృటి తప్పిన ప్రమాదం





**ప్రమాదం నుండి మంటలను ఆర్పిన ఫైర్ ఇంజన్**

**ఊపిరి పీలుచుకున్న చుట్టుపక్కల జనాలు,ఇంటి యాజమాని**

**సంస్థాన్ నారాయణపుర్, మే 30(క్రైమ్ మిర్రర్):** ఇంట్లో గ్యాస్ సిలిండర్ లికేజ్ కావడం తో తృటి తప్పిన ప్రమాదం చోటుచేసుకుంది. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన చేనేత కార్మికుడు కర్నాటి పాండరయ్య ఇంట్లో వంట చేస్తున్న సమయంలో గ్యాస్ సిలిండర్ లీకేజ్ కావడంతో వెంటనే అక్కడ ఉన్న బస్సలతో మంటలను ఆర్పడానికి ప్రయత్నించగా అవి రగులుకొని ఇల్లంతా పొగచుట్టుకోవడంతో గ్యాస్ సిలిండర్ పేలిపోయే పరిస్థితి కనపడంతో ఇంటిలో ఉన్న వారంతా భయభ్రాంతులకు గురై బయటికి రావడం జరిగింది.కేకలు వేయడంతో స్థానికులు చుట్టుపక్కల వారు గమనించి మంటలను ఆర్పడానికి ప్రయత్నిస్తుండగా మంటలు ఎగిసి పడటంతో దాదాపుగా గంటన్నర పాటు గ్యాస్ సిలిండర్ పేలే ప్రమాదమే చోటుచేకోవచ్చని గ్యాస్ ఏజెన్సీ తెలపడంతో చుట్టుపక్కల వారు ఇంటిలోకి ఎవరూ పోకుండా అక్కడే ఉండిపోవడం జరిగింది. వెంటనే పోలీస్ సిబ్బంది ఫైర్ ఇంజన్ కి ఫోన్ చేసి పిలిపించడంతో మంటలను ఆర్పీ ప్రమాదం నుండి తప్పించారు. ఇలాంటివి జరిగినప్పుడు భయపడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని ఫైర్ ఇంజన్ సిబ్బంది తెలియజేశారు